# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 6 | జూన్ | 2023 | పేజీలు : 6




## ఘనంగా సురక్ష దినోత్సవం



**నల్గొండ, జూన్ 4 ( మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల బాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కె.అపూర్వ ఐపీఎస్ అధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పోలీస్ వాహన ర్యాలీ.ఈ ర్యాలీ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై వివేకానంద విగ్రహం మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకుర్యాలీలో దాదాపు 1000 మంది సిబ్బంది.అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో బాంబ్ స్వాడ్, డాగ్ స్క్వాడ్,పింగర్ ప్రింట్,క్లూస్ టీమ్,షి టీమ్, డయల్ 100 ల పని తీరు పైన అవగాహననిర్వహించారు.ఈ కార్యక్రామానికి హాజరైన నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్.పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సైది రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి ఐఅఖి,ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ యస్.పి కె.అర్.కె ప్రసాద రావు,12 వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రామకృష్ణ, డిఎస్పీ లు,నరసింహ రెడ్డి, వెంకటగిరి, నాగేశ్వర రావు, రమేష్, సిఐలు, ఆర్.ఐలు,యస్.ఐలు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సిబ్బంది పట్టణ కౌనిలర్స్, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు కట్టుదిట్టతతో 50 వేల పరిశ్రమలు

- తెలంగాణ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ
- ఆధుని టెక్నాలజీ పరిజ్ఞానంతో రక్షణ
- తొమ్మిదేళ్లలో పోలీస్ శాఖలో ఎన్నో మార్పులకు శ్రీకారం
- సురక్ష దినోత్సవ వేడుకలో ప్రసంగించిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట జూన్ 04 మనం ప్రతినిధిః**
రాష్ట్రంలో శాంతిభద్రతలు అధుపులో ఉండి ప్రజలకు ప్రశాంత వాతవరణంలో జీవనం సాగిస్తే ఆ రాష్ట్రానికి ఎన్నో ప్రారిశ్రమిక రంగం అభివృద్ధి చెంది పెట్టుబడులు వస్తాయని, దానికి నిదర్శనమే నూతన తెలంగాణ రాష్ట్రమని గడిచిన తొమ్మిదేళ్లలో 50వేల పరిశ్రమలు రాష్ట్రానికి రావడం జరిగిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంట్లజగదీష్‌రెడ్డి తెలియజేశారు. రాష్ట్ర దినోత్సవంలో భాగంగా పోలీస్ సంరక్షణ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం కొత్త బస్టాండ్ చౌరస్తానుండి ఏర్పాటుచేసిన భారీ ర్యాలీని పచ్చ జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. పోలీస్ కాన్వాయిలతో ఓపెన్‌టాప్ జీప్‌లో మంత్రి తో పాటు కోదాడ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్యయాదవ్, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా ఎస్పీతో కలిసి భారీ ర్యాలీగా సుమారు 100 పోలీస్ వాహానాలతో దారి పోడవునా ప్రజలకు అభివాదం చేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక పోలీస్ వ్యవస్థలో మార్పులకు నాంది పలికిన దృశ్యాలను ఆటపాటల ద్వారా ప్రజలకు తెలిసే విధంగా ముఖ్యంగా మహిళలు లంబాడీ వేషదారణతో నృత్యాలు చేసుకుంటు ముందుకు సాగారు. ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయం వరకు కొనసాగించారు. అనంతరం డీఎస్పీ నాగభూషణం సభాధ్యక్షత వహించిన సభలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ..... హత్యరాజకీయాలు, కక్షలు నడుమ అట్టుడికిన తెలంగాణ ప్రజలు నేడు ప్రశాంత వాతవరణంలో జీవిస్తున్నారని, తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో పోలీస్ శాఖలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలను చేపట్టడం జరిగిందని, పేర్కోన్నారు. ఆధునిక పరిజ్ఞానం,



పరికరాలతో భద్రతను పటిష్టం చేసి కమాండర్ కంట్రోల్ రూం హైదారాబాద్‌లో ఏర్పాటు చేశామని, అది ఇప్పుడు దేశానికే రోల్ మోడల్‌గా మారిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన విధానాన్ని పోలీస్ శాఖ అమలు పరుస్తు అధ్భుత విజ యాలను సాధిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం షీ టీంను ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, డీఎస్పీలు వెంక టేశ్వర్‌రెడ్డి, రవి, సిఐ రాజశేఖర్, రాజేష్‌లతో పాటు మునగాల, కోదాడ, హుజుర్‌నగర్ తుంగతుర్తి సూర్యాపేట రూరల్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు, ఎఎస్సైలు, కానిస్టేబుల్, సిబ్బంది పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట: సిఎస్ శాంత కుమారి





**భూదాన్ పోచంపల్లి, జూన్ 4, (మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు ఎక్కువ ప్రాధాన్యత కలిగిస్తూ ఎన్నో పథకాలను రుపు కల్పించడంలో రైతులకు ప్రయోజనాలు కలిగిస్తూన్న రైతులకు పెద్దపీట వేయడం జరిగిందని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు. మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకువూరి పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం భూదాన్ పోచంపల్లికి వచ్చినప్పుడు బిటు వాలిన భూములతో ఉండేది నేడు ఎక్కడ చూడు వచ్చేటి వాతావరణం ఎక్కువ దిగుబడి నన్నే ఆశ్చర్యానికి గురిచేస్తుంది, తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు 21 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ వేడుకలలో భాగంగా

## నియంతృత్వ ప్రభుత్వాన్ని పారద్రోలే సమయం అసన్నమైంది

- తెలంగాణన్ని అభివృద్ధిని మరిచి దేశాన్ని ఏలుతానని అనటం హస్యస్పదం
- బిఆర్ఎస్ పార్టీ నామకరణతో కేసిఆర్ పతనం మొదలైంది
- రాష్ట్రం భౌగోళిక, ఆర్థికంగా స్థిర పడాలంటే టిజెఎస్‌తోనే సాధ్యం
- సొంత ఎజెండాతో ముందుకెళుతున్న సిఎం రాష్ట్రాన్ని అప్పలపాలు చేశాడు
- తెలంగాణ జన సమితి మూడో ప్లినరీ సమావేశంలో ప్రో. కోదండరామ్

**సూర్యాపేట జూన్ 04 మనం ప్రతినిధిః** నియంతృత్వ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పారద్రోలే సమయం అసన్నమైందని అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచనలేకుండా కృషి చేయాలని టిజెఎస్ చైర్మన్ ప్రో. కోదండరామ్ అన్నారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర మూడో ప్లినరీ సమావేశం పట్టణ ంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ...... తెలంగాణ అభివృద్ధిని చేయనివాడు దేశాన్ని ఏలుతానని బిఆర్ఎస్ పార్టీని పెట్టడం ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శంచారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు దాటిన ఆనాటి ఉద్యమ హామీలలో ఏ ఒక్కటి సిఎం కేసిఆర్ నేరవేర్చలేదని, ముఖ్యంగా యువతకు ఉద్యోగాలతో పాటు బడుగుబలహీన వర్గాలు తీవ్రంగా నష్టపోయారని గుర్తుచేశారు. పేపర్‌లీకేజీలో ఎంతో మంది యువత నష్ట పోయారని, దానికి కారణమైన వారినిమాత్రం నేటివరకు దోషులుగా తెల్చకపోవడంతో ప్రజలకు ప్రభుత్వంపై అనుమానం వస్తుందని, పేర్కోన్నారు. ఆకాల వర్షంతో ఇబ్బందిపడుతున్న రైతులను ఆదుకునే ప్రయత్నం చేయకపో వడం ఏమిటాని ప్రశ్నించారు. పోడు రైతులకు పట్టాలు పంపిణి చేస్తామన్న మాటను గాలికి వదిలివేశారన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో కేసులపాలైన వారిని నేటి వరకు వారిపై నున్న కేసులకు కొట్టివేయలేదన్నారు. బిఆర్ఎస్ నామకరణంతో కేసిఆర్ పతనం మొదలైందని జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ జనసమితి ఇతర పార్టీలతో విలీనం అవుతుందనే తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి, ఆకాంక్షలను నేరవేర్చడం కోసం



కలిసోచ్చే పార్టీలతో పోత్తును ఆలోచిస్తామే తప్ప పార్టీని విలీనం చేసే ప్రసక్తే లేదని, ఇలాంటి వదంతులు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. దశాబ్ధి ఉత్సవాలను జరుపుకుంటున్న ప్రభుత్వం ప్రకటనలతో ఉదరగోడుతుందేతప్ప ఆచరణలో మాత్రం ఒక్క అడుగు ముందుకు పది అడుగులు వెనకకు అన్న చందంగా పాలన సాగుతుందని ఎద్దేవా చేశారు. అంతకు ముందు టిజెఎస్ అధ్యక్షుడు కోదండ రామ్‌కు స్థానిక జనగాం క్రాస్ రోడ్డులో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎస్వీ డీగ్రీ కళాశాల నుండి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, నాయకులు మాంద్ర మల్లయ్య యాదవ్, సుమన్, గట్ల రమాశంకర్, గోపగాని శంకర్, శ్రీనివాస్ రమేష్, ముజాఉద్దిన్, అరుణ్, వినోద్, సలీం పాషా, సత్యనారాయణ, నారబోయిన కిరణ్, బందన్‌నాయక్, చంద్ర కాంత్, ఈశ్వర్‌సింగ్ తదితరులు పాల్గోన్నారు.

# దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి, జూన్ 4 (మనం న్యూస్):** తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భువనగిరి పరిసర ప్రాంతాలలో గల తండాలలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజకుమార్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం జగతి రామ్ తండా నందు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి హాజరైన ప్రజలకు బీపీ, షుగర్, దంత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ అశ్లేష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము నిర్వహించే పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం తో పాటు ప్రతి ఆదివారం తండా, గ్రామపంచాయతీలలో ఈ ఉచిత దంత వైద్య శిబిరాలను కొనసాగించనునట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ నునావత్ లలిత ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ తండా, గ్రామ పంచాయతీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తమ గ్రామ ప్రజలకు సేవలు అందించాలి అని అనుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఇటువంటి వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహించి తండా గ్రామ పంచాయతీ లలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి అవసరమగు సూచనలను ఇవ్వవలసిందిగా కోరారు. ఈ వైద్య శిబిరంలో ఉపసర్పంచ్ నునావత్ భాస్కర్ నాయక్ మరియు ఎంపీటీసీ ధీరావత్ ప్రతిభ రాజేష్ నాయక్ మరియు గ్రామ పెద్దలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం విధిగా యాదవ్ భవన్‌ను ఏర్పాటు చేయాలి

## ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి

**చిట్యాల, జూన్ 4(మనం న్యూస్):** రాష్ట్రంలోని , ప్రతి గ్రామం, పట్టణాలలోని గొల్ల, కురుమల కాలనీలలో రాష్ట్ర ప్రభుత్వం విధిగా 'యాదవ్ భవన్' లను ఏర్పాటు చేయాలి. ఈ యాదవ్ భవన్ లను భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని అందజేసే విజ్ఞాన భవన్ లుగా తీర్చిదిద్దాలి. అందులో పూర్తి స్థాయి గ్రంథాలు, శిక్షణనిచ్చే కంప్యూటర్లతో నిండి ఉండాలి., యాదవులను అన్ని రంగాలలో నైపుణ్యాణ్ణి పొందే కేంద్రాలుగా వాటిని అభివృద్ధి పరచాలి. గొర్ల కాపరి కొడుకు గొర్ల కాపరిలాగా కాకుండా... ప్రజా పరిపాలకుడిగా, డాక్టర్ ఇంజనీర్, శాస్త్రజ్ఞుడిగా, చదువులో, ఆట, పాటలలో సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా యాదవ భవనాల ద్వారా ప్రోత్సహించాలి. గత కొన్నేళ్ళుగా వృత్తిపై ఆధారపడ్డ వాళ్ళకు చేస్తున్న జివాల పంపిణీ ఆలస్యమౌతున్నందున రెండో విడత 'జివాల' పంపిణీ తక్షణం చేపట్టడం వలన సగానికి సగం జివాలు రాని గొల్ల, కురుమలకు ఉపయోగం జరుగుతుందని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలో పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన 'గొల్ల కురుమల (యాదవుల)' సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో అనేక అంశాలను చర్చించి క్రింది తీర్మానాలు చేశారు.

1) యాదవ్ భవన్ లకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

2) తక్షణం రెండో విడత జివాల పంపిణీ చేయాలి.

3) జివాల పంపిణీ స్థానంలో 21 జివాలకు మార్కెట్ రేటు చొప్పున నగదు ఇస్తే స్థానిక దేశవాళీ జివాలను కొనుగోలు చేసుకుంటారు.

4) వృత్తి దారులకు పూర్తి సబ్సిడీతో ఇస్తామంటున్న లక్ష రూపాయలు వృత్తి కొనసాగింపుకు ఏ మూలకూ చాలనందున 2 లక్షలకు పెంచి ఇవ్వాలి.

5) ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన 1 లక్ష రూపాయలు ప్రతి నియోజకవర్గానికి 2 వేల మందికే ఇస్తామంటున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో గొల్ల కురుమల కుటుంబాలు 5000 వేల కుటుంబాలు ఉన్నందున, నియోజకవర్గానికి ఇచ్చే



సంఖ్యను 10,000లకు పెంచాలి.

6) ఇండ్లు లేకుండా ఖాళీ స్థలాల్లో 3 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్న మొత్తాన్ని 5 లక్షల రూ. పెంచాలి.

7) ప్రభుత్వం కేవలం జివాల పంపిణీ గురించి మాట్లాడుతోంది. తరతరాలుగా గొల్ల కురుమల జీవన నేపథ్యం పాడి పరిశ్రమ. ప్రభుత్వం పాడిని ప్రోత్సాహించడం లేదు. పూర్తి స్థాయి సబ్సిడీతో 5 లక్షల రూ. ఇచ్చి పాడి గేదెల ద్వారా పాడి పరిశ్రమను ప్రోత్సహించాలి.వట్టిమర్తి మాజీ సర్పంచ్ మెడబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు... మోటె కిష్టయ్య యాదవ్, చొప్పరి నరసింహ యాదవ్, మెండె గోపాల్ యాదవ్, పోషబోయిన అయిలయ్య యాదవ్, మోటె మల్లయ్య యాదవ్, గందు అంజయ్య యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, పోషబోయిన మల్లేష్ యాదవ్, నూకల నరసింహ యాదవ్, శ్రీరబోయిన బాలరాజు యాదవ్, తొడుసు సైదులు యాదవ్, పల్లగొర్ల వీరయ్య యాదవ్, బొబ్బిలి మల్లేశ్ యాదవ్, బాతుక మల్లేశ్ యాదవ్, కన్నెబోయిన సైదులు యాదవ్, మైల పిచ్చయ్య యాదవ్, కాలిన నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**ఆత్మకూరు (ఎం), జూన్ 4 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ ప్రభుత్వ పని తీరుపై వ్యతిరేకత మరియు టి పిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరేందుకు ఆత్మకూరు ఎం పట్టణ మాజీ టిఆర్ఎస్వీ అధ్యక్షులు కోరే మహేష్ , బీజేవైఎం నాయకులు కోరే గణేష్, లోడి నాగరాజు, పాశం తనుష్, కోరే దుర్గాప్రసాద్ తో పాటు మరికొందరు యువజన సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ క్షణాన్నైనా నేను నా ఫౌండేషన్ సేవలు మీకు అండగా ఉంటాయని , రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితం కావడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ గెలుపుకు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నడుం బిగించాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్ధులు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, నాయకులు బాషబోయిన పాపయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, టౌన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు లోడి మహేష్, గడ్డం హరీష్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట: సిఎస్ శాంత కుమారి

(మొదటీపేజీ తరువాయి)

నేడు మా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు వేదికలో రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నాం వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం అంతేకాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక రైతుబిడ్డగా ఆలోచించి వ్యవసాయ రంగం కోసం సమగ్రమైన కార్యాలయం చేయడంలో ఎంతో కృషి చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డిసిపి రాజచంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, జలాల్పూర్ గ్రామ సర్పంచ్ పర్నే రజిత, మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కందాడి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, రైతుబంధు సేవాసమితి కోఆర్డినేటర్ రావుల శేఖర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్, రెడ్డి పిఎస్ఎఫ్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీవో బాల శంకర్, మండల వ్యవసాయ అధికారి ఖాన్, మరియు పాల్గొన్నారు.

## సురక్ష దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**భువనగిరి, జూన్ 4 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి 100 మీటర్ల జాతీయ జెండాతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పోలీస్, ఎక్సైజ్ శాఖ, సిబ్బంది తో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు జిల్లా కలెక్టరు, డి. సి పి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిసిపి రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, ఎక్సైజ్ సూపరింటెడెంట్ నవీన్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనుంజయ్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారి, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్నె జ్యోతి వీరేశం ఆర్థిక సహాయం



**మోత్కూర్, జూన్ 4(మనం న్యూస్) :** మండలంలోని దాచారం గ్రామంలో ఆదివారం చిల్లర గంగయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కర్నె జ్యోతి వీరేశం పరామర్శించి 5000 రూపాయలను ఆర్థిక సహాయం చేసాడు. ఆయన వెంట ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ కప్పల లింగయ్య,వార్డ్ మెంబెర్స్ బీమానబోయిన మల్లయ్య జాల లింగయ్య, చిల్లర పర్వతాలు, ననుబోతు నరేందర్, భీమానబోయిన అవిలయ్య, మహేష్, చిల్లర సత్తయ్య, శంకరయ్య,మల్లయ్య,ముంత భిక్ష మయ్య,మర్రి నర్సయ్య,మర్రి భిక్షమయ్య , ఆవుల భిక్ష్మయ్య , భయ్యం రవి, సూరారం అశోక్, తొగరు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**గరిడేపల్లి,జూన్4, మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌మియా ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియామ్మ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామని టీఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దోపిడికి గురువుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి




వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మట్టయ్య, జుట్టుకొండ లక్ష్మీనారాయణ, సైదులు, రామూర్తి, నాగుల్‌మీరా, నర్సయ్య, రాములు, మస్తాన్, కోటయ్య, సైదులు, అంజయ్య, రాంబాబు, అజిత్‌మియా, విజయ్, వెంకట్నర్సు, నాగయ్య, శ్రీను, నవీన్, వెంకటేశ్వర్లు, మదర్, బక్కయ్య, అంజయ్య, కిరన్, కనకయ్య, నాగమ్మ, అనుభయమ్మలు పాల్గొన్నారు.

## అలరించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకం

**గరిడేపల్లి,జూన్4,మనంన్యూస్ః** మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో శ్రీ శ్రీనివాస నాట్య కళామండలి ఆధ్వర్యంలో శనివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాన్ని సినీ సెట్టింగులతో ప్రదర్శించారు. బ్రహ్మంగారిగా, సిద్దయ్యలుగా ప్రతిష్టత్మాకమైన రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు గ్రహీతలు గోధుమల మల్లయ్యచారీ, గోధుమల ఈశ్వరాచారీలు నటించి ప్రేక్షకులను అలరించారు. వీరిద్దరూ తండ్రికొడుకు కావడం విశేషం. టీవీలు, సినిమాలు మోజులో పడి పౌరాణిక నాటకాలను సరిగా ఆదరించని ఈ రోజుల్లో కూడా గరిడేపల్లి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు సరిహద్దు మండలాలు అయిన హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలాలోని అనేక గ్రామాల నుండి వేలాది మంది తిలకించటానికి రావడం గమన్హారం. సుమారుగా 6గంటల పాటు ఎకబిగిగా ప్రదర్శించిన ఈ నాటకాన్ని ప్రజలు కదలకుండా చూడటమంటే కళాకారులు ఎంత గొప్పగా నటించారో మన ఇట్టే అర్థమవుతుంది. ఈ నాటకానికి వ్యాఖ్యతగా జిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు కంబాల



శ్రీనివాస్ వ్యవహరించగా, దర్శకత్వం గోధుముల మల్లాచారీ వహించగా సంగీతం బొడ్డుపల్లి రంగారావు, నారదునిగా షేక్. నబిసాహెబ్, భూదేవిగా గుర్రం జయమ్మ, కక్కడుగా జానపటి సైదులు, పటేల్‌గా పోకల ఆంజనేయులు, ఈశ్వరమ్మ పాత్రలో గోధుమల ఈశ్వరమ్మ తదితరులు నటించి ప్రేక్షకులను అలరింపజేశారు.

## దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే అర్హత బీఆర్‌ఎస్ పార్టీకి లేదు

**జాజిరెడ్డిగూడెం,జూన్04(మనం న్యూస్)ః** దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే అర్హత బీఆర్‌ఎస్ పార్టీకి లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానందచారి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన పదేళ్ల కాలంలో ప్రజలకు ఏం చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లక్ష రుణమాపి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, దళిత ముఖ్యమంత్రి వంటి హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. రైతు బంధు పేరుతో రైతులకు ఇచ్చే వ్యవసాయ పరికాలు, ఇన్‌పుట్ సబ్సిడీలను బంద్ చేశారన్నారు. దళితబంధు పథకంలో అవినితికి పాల్పడి రూ. 3లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేలు, నాయకుల జాబితాను సీఎం బహిరంగ పర్చాలని లేనిచో ముఖ్యమంత్రిపై హైకోర్టులో పిల్ దాఖలు చేస్తామని హెచ్చరించారు. ఉత్సవాలు చేసే అర్హత తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.



## తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ నాదేః మందుల సామేలు

**జాజిరెడ్డిగూడెం,జూన్04(మనం న్యూస్)ః** తుంగతుర్తి నియోజకర్గ బీఆర్‌ఎస్ పార్టీ టికెట్ నాదే అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్, రాష్ట్ర కార్యదర్శి మందుల సామేలు అన్నారు. ఆదివారం కోడూరులో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ పార్టీలో 23 ఏళ్లుగా కేసీఆర్ ఆడుగుజాడల్లో క్రమశిక్షణగా పనిచేశానన్నారు. 14ఏళ్లు నియోజకవర్గంలో ఉద్యమాలు చేసి పార్టీ అభివృద్ధి చేశానన్నారు. స్థానికుడైన నాకు ఉద్యమకారుల కోటలో టికెట్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో చెంచల శ్రీనివాస్, పేర్ల వెంకన్న, బొర్ర వెంకన్న, ప్రభాకర్, నర్సయ్య, క్రాంతి, నాగయ్య, వెంకులు, యల్లయ్య, వెంకటయ్య, నిద్ర సోమయ్య, నామల వెంకన్న పాల్గొన్నారు.



## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవాలు

**హుజూర్‌నగర్,జూన్4,మనంన్యూస్ః** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్ లో విద్యుత్ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని డీఈ వెంకటకృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌లు ముఖ్యఅతిథులుగా హజరవుతారని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల ప్రజాప్రతినిదులు, చైర్మన్‌లు, వైస్‌చైర్మన్‌లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, విద్యుత్ వినియోగదారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మడేలయ దేవాలయానికి ఓజో ఫౌండేషన్ సహకారం

**వేళ్ళచెర్వు,జూన్4,మనంన్యూస్ః** మండల కేంద్రంలో రజక సోదరులు నిర్మించుకున్న మడేలయ దేవాలయ మొదటి వార్షికోత్సవానికి ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న ముఖ్యఅతిథిగా హజరై ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని,



పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంకు రూ. 5లక్షలతో రంగులు వేయించడం జరిగిందని, బంగారమ్మ, బ్రహ్మముగారి ఆలయాల వద్ద అన్నదాన సత్రానికి సాయం చేయడం జరిగిందన్నారు. మహ అన్నదాన కార్యక్రమలు గత రెండు సంవత్సరల నుండి 3లక్షల మందికి అన్నదం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకునూరి శివరెడ్డి, శ్రీను, రాజ్‌కుమార్, నరేందర్, ఇస్మాయిల్, అన్వర్, వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణ సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**పాలకీడు,జూన్4, మనంన్యూస్ః** మండల కేంద్రంలో ఆదివారం మండల విశ్వబ్రహ్మణ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. మండల విశ్వబ్రహ్మణ సంఘం



అధ్యక్షుడిగా దేవులపల్లి నర్సింహచారి, ఉపాధ్యక్షులగా సూరోజు రవీంద్రచారి, సైదాచారి, ప్రధాన కార్యదర్శిగా సూరోజు ఉపేంద్రచారి, కార్యదర్శిగా తంగేళ్లపల్లి పాండయ్యచారి, కోశాధికారిగా బొడ్డుపల్లి భార్గవాచారి, కార్యవర్గసభ్యులుగా సతీష్‌చారి, వెంకటాచారి, సైదాచారి, బ్రహ్మచారి, కొత్తూరు బ్రహ్మచారిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను శుభ్రం చేయరూ...



**మోత్కూరు, జూన్ 4(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మురికి కాలువలో మురుగునీరు పేరుకుపోయి రోజుల తరబడి నిలువ ఉండడం వల్ల దుకాణా దారులు ప్రజలు దుర్వాసన భరించలేక నిత్యం ఇబ్బందులు పడుతున్నామని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతోపాటు వర్షాలు పడడం వల్ల రోడ్డుమీద నిలిచే నీరు కూడా ఇక్కడే కలవడం వల్ల మురికి కాలువలు తీయకపోవడంతో దుర్వాసనతో దోమలు ఈగలతో ఇబ్బందులు పడుతున్నామని దుర్వాసన వస్తుండడంతో దుకాణాలను తీసి ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు బస్సులు ఇక్కడే ఆపడంతో ప్రయాణికులు మురుగునీరులో దిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని మురుగు నీటిని శుభ్రపరచి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఉరివేసుకొని గృహిణి ఆత్మహత్య

**త్రిపురారం, జూన్ 4(మనం న్యూస్) :** త్రిపురారం మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీ నందు ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో నాంపల్లి రేణుక భర్త ఏడుకొండలు ఇంట్లో . ఎవరి లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకోవడంతో బజారుకు వెళ్లిన భర్త వచ్చి చూసి. కూతురు వద్దకు నిన్ననే వచ్చిన రేణుక తల్లి వజ్రమ్మను ఎక్కడికి పోయారని అడగగా ఇరువురు కిటికిలోంచి చూసి ఫ్యాన్ కు ఉరేసుకుందని తెలుసుకొని తలుపు తీసి మిర్యాలగూడ ఆస్పత్రికి తీసుకుపోగా చనిపోయిందని తెలిపారు నాంపల్లి ఏడుకొండలు నిడమనూరు మండలం మారేపల్లి గ్రామానికి చెందినవారు ఇక్కడ ఇల్లు కొనుక్కొని మాడుగులపల్లి మండలం కుక్కడం వద్ద ఉన్నన విశాఖ నందు డైలీ లేబర్గా కూలికి వెళ్తున్నాడు చందంపేట మండలం తెల్ దేవరపల్లి కి చెందిన రేణుక తో ఏడుకొండలకు నాలుగు సంవత్సరాల క్రితం పెళ్లి అయిందని వారికి మూడు సంవత్సరాల కూతురు ఉందని రేణుక తండ్రి రాస నూరు గురువయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఘన స్వాగతం

**జాజిరెడ్డిగూడెం,జూన్04(మనం న్యూస్):** రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల కేంద్రంలో కోటమర్తి గ్రామంలో బొడ్రాయి పండుగకు వెళ్తుండగా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, నాగారిగారి ప్రీతం, నియోజకవర్గింఛార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ



నసీర్‌గౌడ్, గూడెపు నాగరాజు, ఎల్లెంల కొమిరెల్లి, దాసరి రవీందర్, ఆకారపు శ్రీనివాస్, మామిడి నాగరాజు, నోముల నరేష్, అమీన్, మేకల రాంబాబు, యాదయ్య, వెంకన్న, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి తోటి స్నేహితుల చేయూత

**ఆత్మకూర్ (ఎం), జూన్ 4 (మనం న్యూస్):**

మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం 1999- 2000 సంవత్సరం లో 10వ తరగతి చదివిన విద్యార్థిని కొల్లోజు మణెమ్మ తండ్రి భిక్షపతి అనారోగ్యంతో మరణించింది. ఆమె తో పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం సంతాపసభ ఏర్పాటు చేసి ఆమె కూతురు బాశ్వీకకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసారు. అదేవిధంగా ఆమెతో పాటు చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు స్నేహితులు 40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్పటి ఉపాధ్యాయులు మల్లం నరసయ్య, మురారిశెట్టి మల్లేశం, నాగం యాదిరెడ్డి, కోరే లక్ష్మణ్, శ్రీనాథ్, బి,వి,ఎల్,ఎన్ చారి, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం

**వలిగొండ, జూన్ 4 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అరూరు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ మేడలమ్మల కళ్యాణాన్ని బండి సిద్ధులు ఒగ్గు కళాకారుల బృందంచే అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. అనంతరం కుల సంఘం సభ్యులందరూ పటం ఎక్కి అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవతల విగ్రహాలను జక్కుల నరసింహ యాదవ్ జంగమ్మ దంపతులు బహూకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు కీసరబోయిన అంజయ్య యాదవ్, నవీన్ యాదవ్, గణేష్ యాదవ్, ఒగ్గు



కళాకారులు నరసింహులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకోవడానికి సమయం పొడిగించాలి:శ్రీనివాస రెడ్డి

**కోదాడ, జూన్ 04 (మనం న్యూస్) :** గుడిబండ గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఎంఆర్ఓ ఉత్తర్వులని గ్రామపంచాయతీ నోటీసు బోర్డు మీద పెట్టడం జరిగినది గుడిబండ గ్రామంలో ఉన్న గల ఖాళీ స్థలం నందు అర్హులైన నిరుపేదలకి ఇళ్ల స్థలాలు పంపిణీ కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేసినారు అసలే పేదలు నిరక్షరాశులు వారందరికీ సరైన సమయంలో ఈ యొక్క సమాచారం తెలియక చాలామంది దరఖాస్తు చేసుకునే సమయం లేక నిరసించి ఎదురుచూస్తున్నారు నిజమైన అర్హులు చాలామంది ఇంకా ఉన్నారు దరఖాస్తు చేసుకోవడానికి కాబట్టి మీరు ఇచ్చిన సమయం సరిపోనందున ఇంకా సుమారుగా ఒక పది రోజులు సమయం ఇవ్వవలసిందిగా ఎమ్మార్వోని ఆర్డీవోని కోరుతూ మీకు విన్నపం చేయడం జరుగుతున్నదని కోదాడ పీఏసీఎస్ డైరెక్టర్ ఒరిగంటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# చెవిటి వెంకన్నయాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**జాజిరెడ్డిగూడెం, జూన్04(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండోవసారి ఎన్నికైన చెవిటి వెంకన్నయాదవ్‌ను జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీగ నసీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, ఎల్లెంల కొమిరెడ్డి,దాసరి రవీందర్, ఆకారపు శ్రీనివాస్, మామిడి నాగరాజు, నోముల నరేష్, అమీన్, మేకల రాంబాబు, యాదయ్య, వెంకన్న, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన లారీ.. ముగ్గురికి తీవ్రగాయాలు

**మోత్కూరు, జూన్ 4(మనం న్యూస్) :** మోత్కూరు మండలం అనాజిపురం చౌరస్తాలో ఆదివారం ఆటోను లారీ ఢీకొట్టడంతో ముగ్గురికితీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన భార్యాభర్తలు నర్సింహ, రాములమ్మ కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలె కృష్ణ ఆటోలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్ పురం గ్రామానికి వెళుతున్నారు. మోత్కూరు మండలం అనాజిపురం ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే వలిగొండ నుంచి తిరుమలగిరి వైపు వెళుతున్న లారీ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారికి స్థానికంగా చికిత్స చేయించి 108లో మోత్కూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ లారీని అక్కడే వదిలి పరారైనట్టు తెలిసింది.



# రక్షక నిలయాలు సామాన్య ప్రజల భక్షక నిలయాలు

## బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్



**కోదాడ, జూన్ 04(మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సురక్ష ఉత్సవాలపై బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ మండిపడ్డారు.రక్షక నిలయాలు సామాన్య ప్రజలకు భక్షక నిలయాలుగా మారయాని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు పాలకులకు పెద పాలేరులుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నాయకుల మీతిమీరిన జోక్యం వల్ల సామాన్య ప్రజలకు న్యాయం అందని ద్రాక్ష గానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల అండదండలతో పోలీసు స్టేషన్ లలో పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్ల ప్రవర్తిస్తూ సెటిల్మెంట్ లు చేస్తున్నారని దుమ్మెత్తి పోశారు.ప్రశ్నించిన పత్రికా మిత్రుల పైన,ప్రతిపక్ష పార్టీ నాయకులపైనా అక్రమ కేసులు బనాయిస్తూ గొంతునులుపుతున్నారని దుయ్యబట్టారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ఆత్మకూరు(ఎం), జూన్ 4 (మనం న్యూస్):**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆత్మకూరు(యం) మండల కేంద్రంలో గల పిఎస్ గార్డెన్లో నేడు 10.30 కి జరగబోయే విద్యుత్ విజయోత్సవ వేడుకలలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొననున్నారని ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, ఆర్ బి ఎస్ కోర్డినేటర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.